



# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్

**ANDHRA UNIVERSITY**
Accredited by NAAC With 'A++' Grade
ISO 2001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooksvizag2019@gmail.com
ఫోన్ : 0891-2844000

APRIL 28 - MAY 04, 2024

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor & Publisher : Prof. M. James Stephen

సంపుటి : 3 | సంచిక : 116 | పేజీలు : 4


## ఇంజనీరింగ్ కళాశాలను
# ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి



**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి పిలుపునిచ్చారు. ఇటీవల ఏయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయంలో విభాగాధిపతులతో ఆయన సమావేశమయ్యారు. ముందుగా ఏయూ ఇంజినీరింగ్ కళాశాల స్వయం ప్రతిపత్తి హోదాను యూజీసీ పునరుద్ధరించడం పట్ల అభినందనలు తెలియజేశారు. విభాగాధిపతులు, ఆచార్యులు, సిబ్బంది సహకారంతో ఇది సాకారమయ్యిందన్నారు. రానున్న ఏడాది కాలంలో నిర్వహించాల్సిన పలు లక్ష్యాలపై దిశానిర్దేశం చేశారు. అటానమస్ హోదా పునరుద్ధరణ ఫలితంగా నూతన మార్గదర్శకాలు అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి విభాగం, 'ఆచార్యులు పలు లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని వ్యక్తిగత, కళాశాల ఉన్నతికి పాటుపడాలని వీసీ సూచించారు. అన్నింటా ఇంజినీరింగ్ కళాశాలను ఆదర్శవంతంగా నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.శశిభూషణరావు, కళాశాల ఆచార్యులు పాల్గొన్నారు.

## ఏయూఈఈటీకి
# 4283 దరఖాస్తులు

### రేపు రాష్ట్రవ్యాప్తంగా ప్రవేశ పరీక్ష
### 14 సెంటర్లలో పరీక్ష నిర్వాహణకు ఏర్పాట్లు పూర్తి

**ఏయూ న్యూస్, మే :** ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల (ఏ) 2024 ప్రవేశాలకు నిర్వహించే ఏయూఈఈటీకి విశేష స్పందన లభించినట్లు డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ఏయూ, డైరెక్టర్ ఆచార్య డీఏ నాయుడు వెల్లడించారు. ఈ ఏడాది ఏయూ ఈఈటీకి 4283 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి సూచనలకు అనుగుణం గా ఈ ఏడాది ఏయూ ఈఈటీ ప్రవేశాలకు ముందస్తు చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ నేపధ్యంలో ప్రవేశాలకు విద్యార్థుల తరువాయి 2 లో



# ఏయూ సందర్శించిన డీఎస్‌టీ బృందం



**ఏయూ న్యూస్, మే :** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఇంక్లూజివ్ టెక్నాలజీ బిజినెస్ ఇక్యుబేషన్(ఐటిబిఐ) కేంద్రాన్ని డీఎస్‌టీ నిపుణులతో కూడిన డాక్టర్ అరవింద్ కుమార్, డాక్టర్ సి.ఎస్.యాదవ్‌ల బృందం సందర్శించింది. ఈ సందర్భంగా ఐటిబిఐ ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ ఆచార్య హెచ్.పురుషోత్తం వారికి స్వాగతం పలికారు. అనంతరం ఇన్నోవేషన్ ఎంటర్‌ప్యూనర్‌షిప్ రంగంలో వర్సిటీ పనిచేస్తున్న విధానాన్ని రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ ఈ సందర్భంగా వారికి విరించారు. ఐటిబిఐ-సీఈఓ రవి ఈశ్వరపు గత ఏడాది కాలంలో చేసిన కార్యక్రమాలు, సాధించిన ప్రగతి తదితర విషయాలను వారికి వివరించారు. నిర్దేశిత లక్ష్యాలను చేసుకొని లాభదాయకంగా పనిచేస్తున్న విధానాన్ని వారికి తెలియజేశారు. స్టార్టప్ సంస్థల స్థాపనకు భవనాల అవసరం ఉందని, దీనికి అవసరమైన నిధులను డిఎస్‌టి ద్వారా అందించాలని ఈ సందర్భంగా వారిని కోరారు. డిఎస్‌టి ప్రతినిధులు ఏయూ ఐటిబిఐ పనితీరును నిశితంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మరింత అభివృద్ధి చేయడానికి అవసరమైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.శశిభూషణరావు, రీసెర్చ్-డెవలప్‌మెంట్ డీన్ ఆచార్య కె.బసవయ్య, ఆచార్య ఏ.కె.ఎం.పవార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీకి ఏయూ ఘన నివాళి

### తెలుగు విభాగం ఆధ్వర్యంలో వేడుకలు

**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ఆంధ్రవిశ్వ విద్యాలయంలో శ్రీశ్రీ 114వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వర్సిటీ తెలుగు విభాగం ఆధ్వర్యంలో విభాగాధిపతి ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షతన ఇటీవల ఈ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో తొలతా వర్సిటీ ఆచార్యులు మహాకవి శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆచార్య జర్రా అప్పారావు మాట్లాడుతూ ఆధునిక సమాజాన్ని చైతన్యపర్చిన మహా జ్వాల శ్రీశ్రీ అన్నారు. ఆయన కవిత్వానికి భావోద్వేగంతో కూడి మట్టి మనుషుల జీవనాన్ని దర్శింపజేయగల శక్తి ఉందన్నారు. మంత్రతంత్రాలలో సమాజం నడవదని శ్రమైక జీవన సౌందర్యంతోనే సాధ్యమౌతుందని తన కవితలో నిరూపించిన దార్శనీకుడు శ్రీశ్రీ అన్నారు. మహా ప్రస్థానం, మరో ప్రస్థానం వంటి కావ్యాలలో గేయాలు ఎంతో మందిని కదిలించి కవిత్వం వైపు నడిపించి చాలా మందిని కవిగా నిలబెట్టాయన్నారు. శ్రీశ్రీ కార్మికులు, కర్షకుల పక్షాన నిలబడి సమాజాభ్యుదయానికి తరువాయి 2 లో





## ఓటింగ్ అవేర్నెస్‌పై
# ఏయూ స్టూడెంట్స్ క్యాంపెయిన్
### విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించిన రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్


**ఏయూ న్యూస్, మే :** ప్రజాస్వామ్యంలో ఓటే ఆయుధం, ఓటు వినియోగం ప్రతి పౌరుడి విధి, అది రాజ్యాంగం ప్రతి భారత పౌరుడికి అప్పగించిన బాధ్యత.. అంటూ ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్యార్థులు అవగాహన కల్పించారు. ఏయూ న్యాయ కళాశాల, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, స్వీప్ సంయుక్తంగా సిరిపురంలోని వైజాగ్ స్క్వేర్ వేదికగా శనివారం సాయంత్రం ఈ అవేర్నెస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ ముఖ్యఅతిథిగా పాల్గొని అవేర్నెస్ కోసం ఏర్పాటు చేసిన ఫోటో స్పాట్ మోడల్‌ను ఆవిష్కరించడంతో పాటు విద్యార్థులు, ఆచార్యులతో ఓటు హక్కుపై ప్రతిజ్ఞ చేయించారు. సమాజంలో ఓటు హక్కు వినియోగం పెంచే విధంగా విద్యార్థులు పనిచేయాలంటూ దిశానిర్దేశం చేశారు. అనంతరం వర్సిటీ విద్యార్థులు ఎన్నికల ఓటింగ్ పెంచే దిశగా చేసిన ప్రదర్శనలు, నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఏయూ ప్రిన్సిపాల్స్ ఆచార్య ఏ.నరసింహారావు, ఆచార్య టి.శోభశ్రీలతో పాటు ఆచార్య కె.సీతామాణిక్యం, ఆచార్య ఎస్.హరనాథ్, ఆచార్య రాజ్యలక్ష్మి, ఆచార్య నాగభూషణం, ఆచార్య చంద్రకళ, డాక్టర్ పల్లవి, పెద్దసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని నగరవాసులు ఆసక్తిగా వీక్షించారు.







# శ్రీశ్రీకి ఏయూ ఘన నివాళి




▶▶ మొదటి పేజీ తరువాయి

కవిత్వాన్ని ఆయుధంగా మలుచుకున్నా రన్నారు. పెట్టుబడిదారి వ్యవస్థ, బూర్జువా సమాజాన్ని కూకటి వేళ్ళతో కదిలించి వేసి శ్రామిక సమాజం వెల్లివిరియాలని పిలుపు నిచ్చారన్నారు. శ్రీశ్రీ అంతర్జాతీయ కవియని, నిత్య చైతన్య శీలియని సమాజానికి కనువిప్పు కలిగించిన మహా శక్తియని కొనియాడారు. ఏయూ విశ్రాంత ఆచార్యుడు వెలమల సిమ్మన్న మాట్లాడుతూ సమాజాన్ని చైతన్య పరిచే విధంగా శ్రీశ్రీ రాసిన కవితలు దశాబ్దాలుగా ప్రజలను చైతన్య పరుస్తూనే ఉన్నాయన్నారు. కవిత్వంపై ఆయనకున్న పట్టుతో మూఢత్వాన్ని తుగ్గలోకి తొక్కి సమానత్వంతో కూడిన విలువలు కలిగిన ఆధునిక సమాజం దిశగా యువతను నడిపించేందుకు ఆయన చేసిన రచనలు అజరామరం అన్నారు. ఆయని స్ఫూర్తితో యువత చైతన్యవంతులు కావాలన్నారు. మెరుగైన సమాజ స్థాపనలో తమ వంతు బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వర్తించాలన్నారు. అనంతరం బైలపూడి అమర్నాథ్, కాళ్ళ సత్య, పూర్ణ, నాగదీపిక, అంజలి, దిలీప్ కుమార్ మొదలైన విద్యార్థులు కవితాగానం అందజేశారు. విజేతలైన యస్.దిలీప్ కుమార్, యం.అంజలికి బహుమతులు అందించారు. ద్వితీయ సంవత్సర స్నాతకోత్తర విద్యార్థి సిరిశెట్టి దిలీప్ కుమార్ శ్రీశ్రీ చిత్రపటాన్ని తెలుగు విభాగానికి అందజేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అయ్యగారి సీతా రత్నం, డాక్టర్ అన్నంశెట్టి ఈశ్వరమ్మ, డాక్టర్ బూసి వెంకటస్వామి, డాక్టర్ కట్టెపోగు రత్నశేఖర్, డాక్టర్ పెండ్యాల లావణ్య, డాక్టర్ ఆతుకూరి వెంకటేశ్వర్లు, సింహాచల ఆలయ కమిటీ సభ్యులు శ్రీనుబాబు, పరిశోధక విద్యార్థులు, స్నాతకోత్తర విద్యార్థులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏయూఈఈటీకి
# 4283 దరఖాస్తులు

▶▶ మొదటి పేజీ తరువాయి

నుంచి ఈ ఏడాది మంచి స్పందన లభించిందన్నారు. ఈ ఏడాది ఏయూఈఈటీ ప్రవేశాలకు మార్చి 11న నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఆచార్య నాయుడు వెల్లడించారు. ఈ నెల 5వ తేదీ వరకు విద్యార్థుల దరఖాస్తుకు సమయం ఇచ్చినట్లు వెల్లడించారు. దీంతో 4283 మంది విద్యార్థులు వర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల (ఏ)లో బీటెక్ ప్రవేశాల కోసం ఈ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఈ ప్రవేశ పరీక్ష ద్వారా ఇంజినీరింగ్ కళాశాల (ఏ)లో 510 సీట్లు భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు. సీఎస్ఈ, ఈసీఈ, మెకానికల్ ఇంజినీరింగ్, సివిల్ ఇంజినీరింగ్, ఈఈఈ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించడం జరుగుతుందన్నారు.

**5వ తేదీన ప్రవేశ పరీక్ష..**

ఈ నెల 5వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 14 సెంటర్లలో ఈ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ఆచార్య నాయుడు వెల్లడించారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయన్నారు. విద్యార్థులు వారి హాల్‌టికెట్లును www.audoa.andhrauniversity.edu.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 14 సెంటర్లలో ఈ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తుండగా విశాఖలో 7 కేంద్రాల్లో పరీక్ష జరుగుతుందన్నారు. దీంతో పాటు విజయనగరం, శ్రీకాకుళం, రాజమండ్రి, విజయవాడ, గుంటూరు, తిరుపతి, కడప నగరాల్లో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు.





# ఈ వారం డాక్టరేట్లు

## సోని పియర్సేకు డాక్టరేట్



**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థిని గండి సోని పియర్సేకు డాక్టరేట్ లభించింది. ఏయూ పార్మశీ కళాశాల ఫార్మాసుటికల్ కెమిస్ట్రీ విభాగంలో 'ఐసోలేషన్, క్యారక్ట రైజేషన్, ఇన్ విట్రో బయోలాజికల్, ఇవాల్యుయేషన్ అండ్ ఇన్ సిలికో డాకింగ్ స్టడీస్ ఆఫ్ ఫైటో కెమికల్స్ ఫ్రమ్ సెలెక్టండ్ మిల్యేట్స్ ఎల్యూసీన్, కోరకానా, సెటారియా, ఇటాలికా, సెన్సేరాస్ అమెరికానస్, అండ్ మోరెనే అండ్ పాస్పాలెమ్, స్రోబిక్యాట్మ్' అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదగా వీసీ కార్యాలయంలో సోని పియర్సే ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆచార్య వి.గిరిజాశాస్త్రి పర్యవేక్షణలో ఆమె పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు సోని పియర్సేకు అభినందనలు తెలియజేశారు.

## మణికంఠ శ్రావణికి డాక్టరేట్




**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థిని గోకాడ మణికంఠ శ్రావణికి డాక్టరేట్ లభించింది. ఏయూ భౌతిక శాస్త్ర విభాగంలో 'స్టడీస్ ఆన్ సిన్థిస్స్ మోర్ఫోల్జికల్ మ్యాగ్నటిక్ అండ్ ఎలక్ట్రకల్ ప్రోపార్టీస్ ఆఫ్ Ba2+ Ca2+ and Sr2+ సబ్‌స్ట్యూటడ్ బియఫ్ఓ మల్టీఫెర్రిక్ మెటిరీయల్స్' అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదగా వీసీ కార్యాలయంలో మణికంఠ శ్రావణికి ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆచార్య కె.సమత పర్యవేక్షణలో మణికంఠ శ్రావణి పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు మణికంఠ శ్రావణిని అభినందనలు తెలియజేశారు.

## దుర్గా మల్లేశ్వరరావుకు డాక్టరేట్




**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థి నాగ దుర్గా మల్లేశ్వరరావు కోరట్లకు డాక్టరేట్ లభించింది. ఏయూ మెరైన్ ఇంజినీరింగ్ విభాగంలో 'సిన్థీస్స్ ఆఫ్ హైపర్ యుటెక్టిట్ రాపిడ్ సోలిడ్‌ఫైడ్ ఆల్ సి ఏలోయ్సి అండ్ ఇవాల్యూషన్ ఆఫ్ థైయిర్ మెకానికల్, మోటల్లార్జికల్ అండ్ ట్రైబోల్జికల్ ప్రోపార్టీస్ అండర్ డ్రై, లూబ్రికేటెడ్ అండ్ కోయిటెడ్ కండీషన్స్' అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదగా వీసీ కార్యాలయంలో దుర్గా మల్లేశ్వరరావు ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆచార్య ఐ.ఎన్.నిరంజన్ కుమార్, బిహెచ్ నగేష్ ల పర్యవేక్షణలో దుర్గా మల్లేశ్వరరావు పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ప్రసాదరెడ్డితో పాటు వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు దుర్గా మల్లేశ్వరరావు కు అభినందనలు తెలియజేశారు.

## కళ్యాణి టేకుకు డాక్టరేట్



**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థిని కళ్యాణి టేకు కి డాక్టరేట్ లభించింది. ఏయూ మెకానికల్ ఇంజీనిరింగ్ విభాగంలో 'ఎక్స్పెరిమెంటల్ ఇన్వెస్టిగేషన్ ఆన్ ఆలెగె ఆయిల్ బైయోడీజిల్ విత్ ఆక్సీనెటెడ్ ఎడిటివ్ ఆన్ ఫెర్ఫామెన్స్ ఆండ్ ఎమ్మిషన్ ఇన్ ఎ డీజిల్ ఇంజిన్ అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదగా వీసీ కార్యాలయంలో కళ్యాణి ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆచార్య ఎల్.ఎస్.వి ప్రసాద్ పర్యవేక్షణలో కళ్యాణి పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు కళ్యాణికి అభినందనలు తెలియజేశారు.

## సంతోషి అల్లుకి డాక్టరేట్




**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థిని హెచ్ వి సంతోషి అల్లుకు డాక్టరేట్ లభించింది. ఏయూ ఫార్మాస్యూటికల్ సైన్స్ విభాగంలో 'ఫైటోకెమికల్ ఇన్వెస్టిగేషన్ అండ్ బయోలాజికల్ ఇవాల్యూషన్ ఆఫ్ ఫైటోకమికల్స్ ఫ్రమ్ ట్రెడిషనల్ మెడిషినల్ ప్లాంట్ ఎక్కిరేస్థస్ వెస్టిరా, ల్యూకాస్ ఏస్పిరా అండ్ మెమిసిలాన్ ఎడ్యూల్ రోక్స్బ్‌అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదగా వీసీ కార్యాలయంలో సంతోషి ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆచార్య వి.గిరిజాశాస్త్ర పర్యవేక్షణలో సంతోషి పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు సంతోషికి అభినందనలు తెలియజేశారు.

## దివ్య తేజకు డాక్టరేట్




**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థిని దంత దివ్య తేజకు డాక్టరేట్ లభించింది. ఏయూ కిమికల్ ఇంజీనిరింగ్ విభాగంలో 'ఐడెంటిఫికేషన్ ఆఫ్ పోటెంట్ ఇమ్మెబైలైజ్డ్ స్ట్రెయిన్ యూజింగ్ జెనిటి అండ్ డిటెక్షన్ ఆఫ్ కీ ఫక్షనల్ జీన్స్ ఫర్ ఎన్‌హెన్స్డ్ భైయోడిగ్రేడషన్ ఆఫ్ ఫోనల్ : ఆప్టిమైజషన్ యూజింగ్ రెస్పాన్స్ సర్ఫేష్ మథాడలాజీ' అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదగా వీసీ కార్యాలయంలో దివ్య తేజ ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆచార్య వి.శ్రీదేవి పర్యవేక్షణలో దివ్య తేజ పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు దివ్య తేజను అభినందనలు తెలియజేశారు.

# ఏపీ సెట్ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన రిజిస్ట్రార్



**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అర్హత పరీక్ష ఏపిసెట్ 2024కి 79.97 శాతం హాజరు నమోదయింది. ఈ వివరాలను ఏపిసెట్ మెంబర్ సెక్రటరీ ఆచార్య జి.ఎం.జె.రాజు ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షకు 38,078 మంది విద్యార్థులు దరఖాస్తు చేయగా, 30,451 మంది విద్యార్థులు హాజరయ్యారని, 7,627 మంది పరీక్షలకు హాజరు కాలేదని తెలిపారు. దీంతో 79.97 శాతం హాజరు నమోదయిందన్నారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాలను ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ స్వయంగా పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో పరీక్ష నిర్వహించడం పట్ల అధికారులను అభినందించారు. రాష్ట్ర వ్యాప్తంగా 8 ప్రాంతీయ కేంద్రాల పరిధిలో 79 పరీక్ష కేంద్రాలలో 30 సబ్జెక్టులలో ఏపిసెట్ 2024ని నిర్వహించారు. ప్రాంతీయ కేంద్రాల వారీగా హాజరు శాతాన్ని పరిశీలిస్తే విశాఖలో 79.25, రాజమండ్రిలో 79.57, గుంటూరులో 75.64, నెల్లూరులో 79.40, అనంతపురంలో 83.40, తిరుపతిలో 82.60, కడపలో 84.83, కర్నూలులో 81.69 శాతంగా నమోదయ్యింది.

# రక్షణ గోడ నిర్మాణాన్ని పరిశీలించిన రిజిస్ట్రార్




**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ఆంధ్రవిశ్వదవిద్యాలయం క్రీడా మైదానం వెనుక భాగంలో హాస్టల్ భవనం చుట్టూ నిర్మిస్తున్న రక్షణ గోడ పనుల పురోగతిని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ స్వయంగా పరిశీలించారు. పనుల ప్రగతికి ఏయూ చీఫ్ ఇంజినీర్ శంకరరావును అడిగి తెలుసుకున్నారు. పటిష్టంగా గోడ నిర్మాణం జరపాలని సిబ్బందికి ఆదేశించారు. రాతిని ఉపయోగించి భవనానికి రక్షణగా చుట్టూ ప్రహారి గోడను నిర్మాణం చేస్తున్నట్లు ఇంజినీరింగ్ సిబ్బంది వెల్లడించారు.



# న్యాయ కళాశాలలో అంతర్జాతీయ కార్మిక దినోత్సహం

**ఏయూ న్యూస్, మే :** ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని ఆంధ్ర విశ్వ విద్యాలయంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ న్యాయ కళాశాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య సీతమాణిక్యం మాట్లాడుతూ దేశ ప్రగతిలో కార్మికుల పాత్ర వెలకట్టలేనిదన్నారు. వారి శ్రమ వల్లనే సమాజం అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు. కార్మికులు తమ పని గంటలను తగ్గించాలని పోరాటం చేసి విజయం సాధించిన అమరవీరు లను గుర్తు చేసుకుంటే ఏటా మే డే ను జరుపుకోవడం జరుగుతుందన్నారు. కార్మికుల శ్రమను ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. కార్మికుల పోరాటం, కార్మికుల శ్రమను గౌరవించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య విజయలక్ష్మి, డాక్టర్ ఎల్వికే ప్రసాద్, డాక్టర్ పల్లవి, డాక్టర్ ఎన్.బి.చంద్రకళ, డాక్టర్ రాఘవయ్య, భగవత్ పాణిగ్రా, డాక్టర్ నాగభూషణం, విద్యార్థులు పాల్గొన్నారు.



# జీవితం విలువైనది... మధ్యలోనే తుంచుకోవద్దు




**ఏయూ న్యూస్, మే :** కష్టాలను ఎదుర్కొని ధైర్యంతో ముందుకు సాగాలని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్ అన్నారు. ఇటీవల ఏయూ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆత్మహత్య ల నివారణ కమిటీ రూపొందించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆత్మహత్యలకు పాల్పడవద్దని, జీవితం ఎంతో విలువైనదని సూచించారు. ప్రతి ఒక్కరికీ మేము ఉన్నామంటూ భరోసానిస్తే ఆత్మహత్యలు తగ్గుతాయన్నారు. ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ గత పదేళ్లలో 28 మందిని ఆత్మహత్య చేసుకోకుండా కాపాడడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి డాక్టర్ పరికిపండ్ల అశోక్, తత్వశాస్త్ర విభాగాధిపతి వానపల్లి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ ద్వారా ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి సేవలు

**ఏయూ న్యూస్, మే :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ సేవలు ఆన్లైన్ ద్వారా అందుబాటులోనికి తెచ్చింది. ఈ మేరకు ఇటీవల ఆంధ్రవిశ్వవిద్యాలయం ఎంప్లాయిమెంట్ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ఇంతవరకు ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్, రెన్యువల్, అప్డేషన్ మొదలగు సేవలను రాష్ట్రంలోని ఆయా ఎంప్లాయిమెంట్ కార్యాలయాలు నేరుగా మాత్రమే అందించేవి. అయితే ఈ సేవలను శు లభతరం చేస్తూ ఇంటి నుంచే సేవలు పొందే విధంగా ప్రభుత్వ ప్రత్యేక వ్యవస్థను అందుబాటులోకి తెచ్చింది. ఇప్పుడు డైరెక్ట్‌గా ఆన్లైన్‌లో అప్లై చేసుకొని ఎంప్లాయిమెంట్ కార్యాలయపు సేవలను వినియోగదారులు పొందే వెసులుబాటు ఉంది. ఈ సేవలు వినియోగించుకోవడం ద్వారా నేరుగా ఎంప్లాయిమెంట్ కార్డ్ ప్రింట్‌ను దరఖాస్తుదారుడు పొందవచ్చు. క్రింది వెబ్సైటు అడ్రెస్స్ ద్వారా పై సేవలు పొందవచ్చు ఏయూ ఎంప్లాయిమెంట్ కార్యాలయం వెల్లడించింది. http://employment.ap.gov.in ఆన్‌లైన్ సేవలను విద్యార్థులు, నిరుద్యోగులు వినియోగించుకొవచ్చు.

# ఉద్యోగార్జనకు రెజ్యూమ్ నిర్మాణం కీలకం

**ఏయూ న్యూస్, మే :** రెజ్యూమ్ మార్కెట్లో ఉన్న ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునేలా విద్యార్థులు నైపుణ్యాలను పెంచుకోవాలని రిసోర్స్ పర్సన్ వగీర జొన్నాడ తెలిపారు. ఇటీవల ఆంధ్రవిశ్వవిద్యాలయం కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ (డీసీఎంఎస్) విభాగంలో రెజ్యూమ్ బిల్డింగ్.. పర్సనాలిటీ డెవలప్‌మెంట్ అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వగీర మాట్లాడుతూ విద్యార్థులు ఉద్యోగావకాశాలు సాధించే క్రమంలో ప్రాథమికంగా రెజ్యూమ్ నిర్మాణం గురించి పూర్తిగా తెలుసుకోవాలన్నారు. రెజ్యూమ్ అనేది ఒక విద్యార్థి సామర్థ్యాలు, నైపుణ్యం, అర్హతలను, భవిష్యత్తు ప్రణాళికలను తెలియపరిచే అద్భుతమైన డాక్యుమెంట్ అని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీసీఎంస్ విభాగాధిపతి ప్రొఫెసర్ జాలాది రవి, అసిస్టెంట్ ప్రొఫెసర్ బోరుగడ్డ సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.



Chief Patron Prof. P.V.G.D.Prasad Reddy, Chief Editor & Publisher Prof. M.James Stephen,
Editorial Team Prof. G.Girija sankar, Dr. Ch.Satyanarayana, Mr. P.Ravindrababu, Mr.V.V.S.V.Narasimham,
Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone: 0891-284422